సాక్షి
అల్లూరి సీతారామరాజు జిల్లా
శనివారం, 9, మార్చి, 2024



ఘనంగా క్షీరాభిషేకం
విశాఖ: బురుజుపేటలో వెలసిన కనకమహాలక్ష్మి అమ్మవారికి శుక్రవారం క్షీరాభిషేక సేవ నిర్వహించారు.



విశేషంగా నిత్య కల్యాణం
సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారికి శుక్రవారం నిత్యకల్యాణం విశేషంగా నిర్వహించారు.

అమ్మవారికి ప్రత్యేక అలంకరణ
అనకాపల్లి గవరపాలెం కనక దుర్గ అమ్మ వారిని మహాశివ రాత్రి, పురస్కరించుకుని ప్రత్యేకంగా అలంకరించారు.



న్యూస్‌రీల్

12న జాబ్ మేళా
మారేడుమిల్లి: స్థానిక స్త్రీశక్తి కార్యాలయంలో ఈ నెల 12న మండలంలోని నిరుద్యోగ యువతి, యువకులు కోసం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వీరా కిషోర్ తెలిపారు. ఎంపికైన వారికి శిక్షణ ఇచ్చి ఉద్యోగం కల్పిస్తారన్నారు. జాబ్‌మేళాకు విచ్చేసే అభ్యర్థులు విద్యార్హత ధ్రువపత్రాలు, రేషన్, ఆధార్, కార్డులతో రావాలని ఆయన సూచించారు. ఉపాధి హామీ కార్డు ఉండి వంద రోజులు పని దినాలు పూర్తి చేసిన వారికి ఉచిత శిక్షణ, భోజన వసతి, వేతనం ప్రభుత్వం సమకూరుస్తుందన్నారు. వివరాలకు ఏపీవోను 9398806886, 8332090278 నంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

వర్డ్ పవర్ చాంపియన్ షిప్ పోటీల్లో ప్రతిభ
- రాష్ట్ర స్థాయికి ఎంపికైన చాపరాతిపాలెం విద్యార్థిని ద్రాక్షవల్లి



విద్యార్థులతో హెచ్‌ఎం కల్యాణం

గూడెంకొత్తవీధి: పాడేరు కేంద్రంగా జరిగిన జిల్లా స్థాయి వర్డ్ పవర్ చాంపియన్‌షిప్ పోటీల్లో మండలానికి చెందిన పలువురు విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. చాపరాతిపాలెంకు చెందిన ముగ్గురు, బోనంగి పల్లి పాఠశాలనుంచి ఏడుగురు ఈ పోటీలకు హాజరయ్యారు. వరిలో చాపరాతిపాలెం ఎంపీపీఎస్ పాఠశాలకు చెందిన మూడవ తరగతి విద్యార్థిని రాట ద్రాక్ష వల్లి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. విజయవాడలో ఈనెల 14న జరిగే పోటీల్లో ఈమె పాల్గొంటుందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీదరి కల్యాణం తెలిపారు. ఉపాధ్యాయులు కుమార్, శరభ విద్యార్థులను అభినందించారు.

చెక్‌పోస్ట్ వద్ద రూ.12 లక్షల స్వాధీనం
ఆనందపురం : మండలంలోని భీమిలి క్రాస్ రోడ్డు చెక్ పోస్టు వద్ద జరిపిన తనిఖీల్లో గురువారం రాత్రి రూ.12 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. సీఐ టీవీ తిరుపతిరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వాహన తనిఖీలో భాగంగా విజయనగరం నుంచి వస్తున్న కారును చెక్ పోస్టు వద్ద ఆపి తనిఖీ చేశారు. ఈ మేరకు కారులో ప్రయాణిస్తున్న పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లి గూడెం గ్రామానికి చెందిన బండి సూర్య చంద్రరావు వద్ద రూ.12 లక్షలు బయటపడింది.



మత్స్యగుండాన్ని సందర్శించిన ఎస్పీ తుహిన్ సిన్హా, ఏఎస్పీ ధీరజ్



మత్స్యదేవతలను దర్శించుకునేందుకు బారులు తీరిన భక్తులు



మత్స్యగుండం ఆలయ కమిటీ సభ్యులతో కలెక్టర్ విజయ సునీత



రంప శివాలయం వద్ద గిరి కళాకారుల సాంస్కృతిక ప్రదర్శన

పులకించిన భక్త జనం

శివనామస్మరణలో శైవక్షేత్రాలు మార్మోగాయి. తెలుగు రాష్ట్రాలతోపాటు సరిహద్దులోని ఒడిశా, ఛత్తీస్‌గఢ్ నుంచి భారీగా భక్తులు తరలివచ్చారు. ప్రముఖ పుణ్యక్షేత్రాలైన మత్స్యగుండం మత్స్యలింగేశ్వరుని ఆలయం, రంప శివాలయాలు కిటకిటలాడాయి. పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు శివునికి ప్రత్యేక పూజలు చేశారు. వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. శివపార్వతుల కల్యాణం నేత్రపర్వంగా నిర్వహించారు.



మత్స్యగుండంలో మత్స్యలింగేశ్వర స్వామిని పూజలు నిర్వహించేందుకు క్యూకట్టిన భక్తులు

- కిటకిటలాడిన శైవ క్షేత్రాలు
- మార్మోగిన శివనామస్మరణ
- మత్స్యగుండంలో ఘనంగా జాతర
- మత్స్యదేవతలకు ప్రత్యేక పూజలు
- అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు
- భారీగా పోలీసు బందోబస్తు

హుకుంపేట: ప్రముఖ పుణ్యక్షేత్రం, ఆధ్యాత్మిక కేంద్రం మత్స్యగుండంలో మహాశివరాత్రి ఉత్సవాలు రెండవరోజు ఘనంగా జరిగాయి. వేలాదిమంది భక్తులతో ఈ ప్రాంతం కళకళలాడింది. శ్రీశ్రీ మత్స్యలింగేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు ఏజెన్సీ నలుమూలల నుంచే కాకుండా మైదాన ప్రాంతం, ఒడిశా నుంచి భారీగా విచ్చేశారు. స్వామివారి దర్శనానికి బారులు తీరారు. మత్స్యగెడ్డ వద్ద మత్స్యదేవతలను దర్శించుకున్నారు. మురీలు, అటుకులు వేస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కలెక్టర్ విజయ సునీత, ఎస్పీ తుహిన్ సిన్హా, ఏఎస్పీ ధీరజ్, పాడేరు ఐటీడీఏ పీవో అభిషేక్ స్వామివారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ, ఉత్సవ కమిటీల గౌరవ అధ్యక్షులు, కార్యదర్శులు మఠం శాంతకుమారి, గోపాల పాత్రుడు, మోదకొండబాబు అధికారులను సత్కరించారు. స్వామివారి చరిత్ర పుస్తకాన్ని అందజేశారు. వైఎస్సార్‌సీపీ పాడేరు, అరకు సమన్వయ కర్తలు విశ్వేశ్వరరాజు, రేగం మత్స్యలింగం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

ప్రత్యేక వైద్య శిబిరం

వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో స్థానిక వైద్యాధికారి గాయత్రి ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటుచేశారు. సుమారు 200 మంది సిబ్బందితో పోలీసు బందోబస్తు ఏర్పాటుచేశారు. ఎస్పీ తుహిన్ సిన్హా ఆధ్వర్యంలో ఏఎస్పీ ధీరజ్ పర్యవేక్షించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పాడేరు ఐటీడీఏ అభిషేక్ ఏర్పాట్లు చేశారు. ప్రత్యేకంగా పర్యవేక్షణకు అధికారులను నియమించారు. గ్రామీణ మంచినీటి సరఫరా విభాగం ఆధ్వర్యంలో తాగునీటి సౌకర్యం కల్పించారు. భక్తుల సౌకర్యార్థం పాడేరు డిపో 20 బస్సులను ఏర్పాటుచేసింది.

రంప కొండల్లో..

రంపచోడవరం: రంప భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఏఎస్పీ జగదీష్ అడహళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు గొడవర్తి ప్రసన్నకుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. జాగారం చేసిన భక్తులు అర్ధరాత్రి నుంచి కొండపైన జలపాతం వద్ద స్నానాలు చేసి శివలింగానికి పూజలు నిర్వహించారు. కొండ దిగువన ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఉత్సవాల బందోబస్తును రంపచోడవరం ఏఎస్పీ ఆధ్వర్యంలో సీఐ వాసా వెంకటేశ్వరరావు, ఎస్ఐ మోహన్‌కుమార్ పర్యవేక్షిస్తున్నారు. రంపచోడవరానికి చెందిన భాను సప్లయి కంపెనీ యాజమాని బత్తిన శ్రీను భక్తులకు పెద్ద ఎత్తున అన్నసమారాధన ఏర్పాటుచేశారు. రంపచోడవరం వర్తక సంఘం ఆధ్వర్యంలో పులిహోర ప్యాకెట్లు పంపిణీ చేశారు. రంప ప్రైవేట్ రిసార్ట్స్ ఓనర్ల సంఘం అధ్యక్షుడు జయరాజ్, గౌరవ అధ్యక్షుడు బోండ్ల వరప్రసాద్‌రావు, పీఆర్వో ఎం.నాగేంద్రకుమార్ ఆధ్వర్యంలో పులిహోర ప్రసాదం అందజేశారు.

జీడిగుప్పలో ఫెర్రీ పాయింట్

వీఆర్‌పురం: మహాశివరాత్రి పురస్కరించుకుని జీడిగుప్పలో ప్రత్యేక ఫెర్రీ పాయింట్‌ను ఏర్పాటుచేశామని తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ తెలిపారు. జీడిగుప్పకు గోదావరి నది అవతల కటుకూరు గ్రామం ఒడ్డున కొలువుదీరిన మహాశివుడిని దర్శించుకునే భక్తుల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన ఈ పాయింట్‌ను శుక్రవారం ఆయన పరిశీలించారు. మూడు ప్రత్యేక బోట్ల ద్వారా భక్తులకు ఎటువంటి టికెట్ లేకుండా ఉచితంగా గుడి వద్దకు భక్తులను చేరవేస్తున్నట్టు తెలిపారు.

వడ్డిగూడెం రుద్రకోటేశ్వరస్వామికి..

మండలంలోని వడ్డిగూడెంలో కొలువుదీరిన శ్రీసతీ రుద్రకోటేశ్వరస్వామి వారిని భక్తులు పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.



జర్జులలో శివాలయంలో పూజలు చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర దంపతులు



కొండపైన రంప శివాలయంలో శివపార్వతులు, నందీశ్వరుడు

బొర్రాలో నందీశ్వరుడికి..

అనంతగిరి: మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన బొర్రాగుహల్లో కొలువై ఉన్న నందీశ్వరుడికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మహాశివరాత్రి పురస్కరించుకుని ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ఒడిశా నుంచి భక్తులు భారీగా తరలివచ్చి దర్శించుకున్నారు. తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన ధింసా తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఆలరించాయి. బొర్రా గుహల్లోకి భక్తులను ఉచితంగా అనుమతించారు.

ముంచంగిపుట్టు: మండలంలోని జర్జుల పంచాయతీ గుంజిరిసంతలో శ్రీశివలింగేశ్వర స్వామి వారిని విశాఖ ఉమ్మడి జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర దంపతులు, సర్పంచ్ పార్తిమ దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు.

నేత్రపర్వంగా శివపార్వతుల కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న సబ్ కలెక్టర్ ధాత్రిరెడ్డి, చింతపల్లి ఏఎస్పీ ప్రతాప్ కిషోర్ దంపతులు, పాడేరు ఏఎస్పీ ధీరజ్ దంపతులు

హుకుంపేట: మత్స్యలింగేశ్వర స్వామి ఆలయంలో మహా శివరాత్రి సందర్భంగా శుక్రవారం రాత్రి శివపార్వతుల కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. గిరిజన సంప్రదాయతో ఈ వేడుకను నిర్వహించారు. పాడేరు సబ్ కలెక్టర్ ధాత్రిరెడ్డి, చింతపల్లి ఏఎస్పీ ప్రతాప్‌కిషోర్ దంపతులు, పాడేరు ఏఎస్పీ ధీరజ్ దంపతులు కల్యాణం జరిపించారు. ఎంపీడీవో వెంకటరావు, ఈవోపీఆర్డీ అప్పలరాజు దంపతులు పాల్గొన్నారు.



బొర్రాలోని నందీశ్వరుడికి పూజలు చేస్తున్న భక్తులు



పాయింట్ వద్ద బోట్‌ను పరిశీలిస్తున్న తహసీల్దార్



రంపలో పూజలు చేస్తున్న ఏఎస్పీ జగదీష్ అడహళ్లి



మత్స్యగుండంలో పూజలు చేస్తున్న పీవో అభిషేక్



రంపలో అన్నదానం నిర్వహిస్తున్న భక్తులు

ఘోర రోడ్డు ప్రమాదం..నలుగురి దుర్మరణం

- శివరాత్రి జాతరకు వెళ్తూ బైక్‌లపై విన్యాసం చేస్తుండగా ఘటన
- సంఘటన స్థలంలో ముగ్గురు, అరకు ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరొకరు మృతి
- ఇద్దరు పరిస్థితి విషమం.. కేజీహెచ్‌కు తరలింపు
- మిన్నంటిన ఆర్తనాదాలు









సంఘటన స్థలంలో మృతదేహాలు, పరిశీలిస్తున్న స్థానికులు

సాక్షి, పాడేరు: అరకువేలి మండలం మాదల పంచాయతీ దుమ్మగుడ్రి గ్రామ సమీపంలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. రాత్రి పది గంటల సమయంలో అరకు–లోతేరు మెయిన్ రోడ్డులో దుమ్మగుడ్రి– నందివలస గ్రామాల మధ్యలో మూడు బైక్‌లపై యువకులు విన్యాసాలు చేస్తుండగా అదుపుతప్పడంతో ఘోర ప్రమాదం జరిగింది. సంఘటన స్థలంలో త్రినాథ్ (33), చినలబుడు గ్రామానికి చెందిన బురిడి హరి (17), గొల్లూరి అమలాకాంత్ (13) మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన లోతేరు గ్రామానికి చెందిన భార్గవ్ (10), మంధ్యగుడ గ్రామానికి చెందిన గుబారి సింహాద్రి (35), పెదవలస గ్రామానికి చెందిన కె.మోహన్‌రావు (23), ఆర్. దుంబ్రిగుడకు చెందిన కిల్లో సతీష్ (18), చినలబుడుకు చెందిన కిల్లో పరుశరామ్ (26), గొల్లూరి సుజిత్‌కుమార్ (20)ను అరకులోయ ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ భార్గవ్ మృతి చెందాడు. పరిస్థితి విషమంగా ఉన్న సింహాద్రి, మోహన్‌రావును విశాఖ కేజీహెచ్‌కు తరలించారు.

దారికాసిన మృత్యువు

శివరాత్రి జాతరకు బయలుదేరిన యువకుల్లో నలుగురిని మృత్యువు దారికాసి కబళించింది.. మాదల పంచాయతీ నందివలసలో శివరాత్రి జాతరకు వీళ్లంతా బైక్‌లపై బయలుదేరారు. దుమ్మగుడ్రి–నందివలస గ్రామాల మధ్య కారుచీకట్లో బైక్‌లపై విన్యాసాలు చేయడంతో అదుపుతప్పి ప్రమాదానికి గురయ్యారు. సంఘటన స్థలంలో ఆర్తనాదాలు మిన్నంటాయి. ఘోర ప్రమాదం చోటు చేసుకోవడంతో ఉలికిపాటుకు గురయ్యారు.







అరకులోయ ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

గాం మల్లుదొర మనువడు బోడిదొర మృతి

- కొంతకాలంగా అనారోగ్యం
- కేజీహెచ్‌లో వైద్యంతో మెరుగుపడిన ఆరోగ్యం
- స్వగ్రామం లంకవీధిలో ఉన్నట్టుండి తీవ్ర అస్వస్థత
- ఎంపీ మాధవి, ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సంతాపం
- నేడు అంత్యక్రియలు



రాజేంద్రపాలెం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బోడిదొర (ఫైల్)

కొయ్యూరు: ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు గాం మల్లుదొర మనువడు గాం బోడిదొర (85)శుక్రవారం రాత్రి ఆయన స్వగ్రామం బట్టపనుకుల పంచాయతీ లంకవీధిలో మృతి చెందారు. గతనెలలో ఆయన బీపీ మాత్రలు మోతాదుకు వేసుకోవడంతో అప్పటినుంచి అనారోగ్యానికి గురయ్యారు. అప్పటిలో వెంటనే రాజేంద్రపాలెం ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం అందించేందుకు నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి తరలించారు. అప్పటి కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు అక్కడి నుంచి కేజీహెచ్‌లో చేర్పించారు.

అండగా అధికార యంత్రాంగం..

అప్పటిలో కొంత నగదును బోడిదొర కుటుంబానికి కలెక్టర్ సుమిత్‌కుమార్ అందజేశారు. కేజీహెచ్‌లో సుమారు 12 రోజుల పాటు చికిత్స పొందారు. ఐటీడీఏ పీవో అభిషేక్ కూడా ఆయనను పరామర్శించి ధైర్యం చెప్పారు. కేజీహెచ్‌లో కోలుకున్న తరువాత వైద్యులు అతనిని ఇంటికి పంపించారు. అప్పటి నుంచి ఆరోగ్యంగానే ఉన్న బోడిదొర శుక్రవారం రాత్రి తీవ్ర అస్వస్థతకు గురై మృతి చెందారు. ప్రభుత్వం, అధికార యంత్రాంగం అతని ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి, అత్యవసర వైద్యం అందించారు. కలెక్టర్, పీవోలు కూడా ఎప్పటికప్పుడు వైద్యులతో మాట్లాడుతూ పర్యవేక్షించేవారు.

కుమార్తె సంరక్షణలో..

బోడిదొరకు కొడుకులు లేకపోవడంతో కుమార్తె సంరక్షణలో ఉండేవారు. భార్య అచ్చియమ్మ మూడేళ్ల క్రితం మరణించింది. అప్పటినుంచి భార్యపై బెంగ పెట్టుకుని అనారోగ్యానికి గురైనట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. అతని మృతిపై జాతీయ అల్లూరి యువజన సంఘం అధ్యక్షుడు పడాల వీరభద్రరావు, ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, ఎంపీ మాధవి సంతాపం ప్రకటించారు. లంకవీధిలో శనివారం అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

విద్యాశాఖ ఆర్జేడీగా విజయభాస్కర్



విజయభాస్కర్

విశాఖ విద్య: విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరక్టర్ (ఆర్జేడీ)గా బి. విజయభాస్కర్ నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. విజయవాడలోని సమగ్ర శిక్ష ఎస్పీడీ కార్యాలయంలో అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్(ఎస్ఏఎంవో)గా పని చేస్తున్న విజయభాస్కర్‌ను విశాఖపట్నం ఆర్జేడీగా బదిలీ చేశారు. ప్రస్తుతం ఇక్కడ ఆర్జేడీగా పనిచేస్తున్న ఎం.జ్యోతి కుమారిని ఆ స్థానం (ఎస్ఏఎంవో)కు బదిలీ చేశారు.

హరిత శోభ



చుట్టూ పచ్చదనం కోల్పోయిన కొండలు.. ఎడారిలా పరిసరాలు.. వాటి మధ్య రబీకి గిరి రైతులు సిద్ధం చేసుకున్న వరి నారుమడి హరిత శోభతో ఆకట్టుకుంటోంది. మండలంలోని బాబుశాల పంచాయతీ దముకులాడి వద్ద ఈ దృశ్యం కనువిందు చేసింది.

– ముంచంగిపుట్టు

వస్తూవస్తూనే సచివాలయ వ్యవస్థను తెచ్చారు. గ్రామీణ రంగాన్ని బలోపేతం చేశారు. వలంటీర్ల వ్యవస్థతో ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చారు. గతంలో ఎన్నడూ చూడని సంక్షేమం.. అభివృద్ధి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో సాధ్యమైంది. మాడుగుల నియోజకవర్గం రూపురేఖలే మారిపోయాయి. సుసంపన్న ప్రాంతంగా అవతరించింది. ఈ ప్రాంత ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు డిప్యూటీ సీఎం కావడం.. స్వయానా పంచాయతీరాజ్‌శాఖ **మంత్రిగా ఉండడంతో** గ్రామ గ్రామాన ప్రగతి **వెలుగులు నిండేలా** శ్రద్ధ తీసుకున్నారు. **స్వగ్రామం తారువలోనే తన** క్యాంపు కార్యా**లయాన్ని ఏర్పాటు చేసుకొని,** ఎప్పటికప్పుడు **ప్రగతి పనులను పర్యవేక్షిస్తూ** ముఖ్యమంత్రి **వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి** ఆశయాలకు అ**నుగుణంగా ఏకంగా** రూ.4,068 కో**ట్లతో కనీవినీ ఎరుగని** సంక్షేమాభివృద్ధి**ని సాధించారు.**

- మాడుగుల నియోజకవర్గంలో ప్రగతి పరుగులు
- విద్య, వైద్య రంగాలలో గణనీయమైన మార్పులు
- జల్‌జీవన్‌మిషన్ ద్వారా ఇంటింటికీ కుళాయిలు
- రైతన్నకు భరోసా.. వ్యవసాయ రంగానికి పెద్దపీట
- సచివాలయ వ్యవస్థతో గ్రామస్వరాజ్యం
- నియోజకవర్గంలో రూ.4,068 కోట్లతో కనివినీ ఎరుగని సంక్షేమాభివృద్ధి

ప్రతి రోజూ పండగే



మాడుగుల: రోజుకో మండలంలో ప్రారంభోత్సవం.. రోజుకో గ్రామంలో సంబరం.. రహదారులు, ఆస్పత్రులు, మంచినీటి పథకాలు, ఆర్బీకేలు, సచివాలయాలకు కొత్త భవనాలు.. ఇలా ఒక్కటొక్కటిగా అందుబాటులోకి వచ్చి బతుకులు బాగుపడితే ప్రతి రోజూ పండగే కదా! గతంలో వెనుకబడిన నియోజకవర్గంగా ఉన్న మాడుగుల నేడు అన్నింటిలో మిన్నగా ఎదిగింది. గత 40 ఏళ్లలో సాధించలేనిది నాలుగున్నరేళ్లలో సాధ్యమైంది. ఈ ప్రాంత ప్రజలకు వ్యవసాయమే ప్రధాన జీవనాధారం. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అన్నదాత కోసం చేపట్టిన పథకాలు వారి జీవితాలను బాగుచేశాయి. తండ్రి వైఎస్సార్ హయాంలో పూర్తయిన పెద్దేరు జలాశయానికి ఆయన తనయుడు జగన్‌మోహన్ రెడ్డి రూ.84 కోట్లు కేటాయించి ఆధునికీకరణ చేపడుతున్నారు. విద్య, వైద్య రంగాల్లో అపూర్వమైన మార్పులు, ఇంటింటికీ కుళాయిలు, రెండు గ్రామాలు కలపడానికి కింతలిలో గొరిగెడ్డపై వంతెన నిర్మాణం, మాడుగుల వెళ్లడానికి తాచేరుపై వంతెన నిర్మాణం.. ఇలా ఎన్నో పనులు ప్రజల జీవన విధానంలో మంచి మార్పు తీసుకొచ్చాయి. 106 గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం అందుబాటులోకి వచ్చింది.

106 గిరి గ్రామాలకు బంగారు బాటలు



చీడికాడ నుంచి కొండవీధికి వేసిన పక్కారోడ్డు



దేవరాపల్లి మండలం గరిసింగి నుంచి డొర్ర చెరువు గిరి గ్రామానికి వేసిన పక్కారోడ్డు

ఒకప్పుడు కాలినడకన వెళ్లడం కూడా సాధ్యం కాని కొండ దారులను బంగారు బాటలుగా అభివృద్ధి చేశారు. నియోజకవర్గంలో మాడుగుల, చీడికాడ, దేవరాపల్లి మండలాల్లో 106 గిరి గ్రామాలకు చక్కని రహదారులు అందుబాటులోకి వచ్చాయి. దేవరాపల్లి మండలం చింతలపూడి పంచాయతీలో బోడిగరువు, నేరెళ్లపూడి గ్రామాలు కొండలపై ఉన్నాయి. వీటికి రెండు కోట్లతో రోడ్లు వేశారు. తామరబ్బ పంచాయతీలో చినసోంపురం, గరిసింగి పంచాయతీలో చినగంగవరం, చింతలపాలెం, గరిసింగి, డొర్ర చెరువు, తాటిపూడి తదితర గిరి గ్రామాల కొండబాటలన్నీ పక్కా రోడ్లుగా మార్పు చెందాయి. మాడుగుల మండలంలో గదబూరు, డి.గొటివాడ నుంచి రాజంపేట, పనుకు గదబూరు, శరభన్నపాలెం, చినసారాడ, కింతలి నుంచి లోవ వీరనారాయణం మీదుగా గొర్రిగెడ్డ, వయా కొండవీధి, రావిపాలెం నుంచి సిరిపురం, బిల్లలపాలెం, ద్వారకానగర్, లక్ష్మీంపేట, చీడికాడ మండలంలో గుడివాడ నుంచి చెరుకుబిల్లి, జాజులపాలెం, వీరభద్రపేట నుంచి గొప్పూరు వరకు చక్కని రహదారులు వేశారు. రూ.60 కోట్లతో 520 సీసీ రోడ్లను పూర్తి చేశారు. కింతలి, వల్లాపురం గ్రామాల మధ్య గొర్రిగెడ్డపై రూ.40 లక్షలతో వంతెన నిర్మాణం జరిగింది. ఎల్.క్రిష్ణాపురం నుంచి కామకూటం గిరిజన గ్రామానికి రూ.3.40 కోట్లతో సర్వాంగ సుందరంగా రోడ్డు నిర్మించారు. ఇక మైదాన ప్రాంతాలకు వస్తే మాడుగుల మండలం డి.గొటివాడ నుంచి సాగరం కాలనీ మీదుగా మాడుగుల వరకు రోడ్డుతోపాటు తాచేరుపై వంతెన నిర్మాణ పనులు రూ.7.40 కోట్లతో చకచకా జరుగుతున్నాయి.



కేజే పురం నుంచి చీడికాడ మండలం అప్పలరాజుపురానికి వేసిన రోడ్డు

వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్



మాడుగుల అగ్రిల్యాబ్‌లో పశువ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

మాడుగులలో రూ.80 లక్షలతో ఆధునాతన **వసతులతో వైఎస్సార్ అగ్రి టెస్టింగ్** ల్యాబ్ **ఏర్పాటు చేశారు. విత్తన నాణ్యతను** పరీక్షించడం, పశువులకు సంక్రమించే వ్యాధులను గుర్తించడానికి ఈ ల్యాబ్ ఉపయోగపడుతోంది. పశువులకు 15 నిమిషాల్లో వ్యాధి నిర్ధారణ చేసి ఉచితంగా మందులు అందిస్తున్నారు. విత్తన శాంపిల్స్‌ను 20 నిమిషాల్లో పరీక్షించి రైతులకు సూచనలు ఇస్తున్నారు. ఇంతవరకు 4,209 విత్తన పరీక్షలు నిర్వహించారు. నాలుగు వేల ఆవులకు, ఏడు వేల గేదెలకు, 15 వేల మేకలు, గొర్రెలకు పరీక్షలు జరిపారు.

ఐదేళ్లలో అందిన సంక్షేమ ఫలాలు

పథకం	లబ్ధిదారులు	చేకూరిన లబ్ధి
అమ్మఒడి	24,845	రూ.16,45,89,418
వైఎస్సార్ పింఛన్ కానుక	46,878	రూ.36,84,84,504
వైఎస్సార్ చేయూత	21,447	రూ.43,37,42,139
వైఎస్సార్ ఆసరా	47,724	రూ.80,16,52, 250
వైఎస్సార్ రైతు భరోసా	45,138	రూ.17,48,78,119
హౌసింగ్ నేరుగా చెల్లింపు	4,942	రూ.45,74,61,373
సున్నా వడ్డీ	59,718	రూ.64,05,20,857
ఉచిత పంటల బీమా	530	రూ.4,00839
వైఎస్సార్ కాపునేస్తం	279	రూ.95,77,200
జగనన్న విద్యా దీవెన	2,174	రూ.34,51,88,394
జగనన్న వసతి దీవెన	11,991	రూ.14,29,69,772
వైఎస్సార్ నేతన్న నేస్తం	100	రూ.24,00000
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	436	రూ.64,06,790
వైఎస్సార్ బీమా	609	రూ.7,16,23,148
ఇన్‌పుట్ సబ్సిడీ	3,506	రూ.65,80, 361
వైఎస్సార్ వాహనమిత్ర	2,515	రూ.4,41,78,326
సున్నా వడ్డీ పంట రుణాలు	11,706	రూ. 2,29,83,663
జగనన్న చేదోడు	2,456	రూ.35,34,90,209
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	8,322	రూ.17,22,94,421
కోవిడ్ సహాయం	47,309	రూ.5,91,45,209
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	5,602	రూ.3,23,26,027
వైఎస్సార్ మత్స్యకార భరోసా	27	రూ.3,31,000
అగ్రిగోల్డ్	202	రూ.2,17,92,605
వైఎస్సార్ లా నేస్తం	1	రూ.60 ,000
వైఎస్సార్ కల్యాణమస్తు	225	రూ.8,89,336
అర్చకులు, ఇమామ్‌లు, పాస్టర్లు	78	రూ.1,43,500
జగనన్న తోడు	5,374	రూ.2,60,68,848
జగనన్న విద్యా కానుక	983	రూ.45,72,29,797
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	16,473	రూ.18,49,03 618
జగనన్న గోరుముద్ద	19,832	రూ.11,02,27,498
90 రోజుల్లో ఇళ్ల పట్టాలు	4,649	రూ.87,35,38620



మాడుగులలో నిర్మించిన పీఆర్ అతిథి గృహం



దేవరాపల్లి పీహెచ్‌సీ

ఆనందంగా ఉంది



ప్రజల కళ్లలో ఆనందమే నాకు ముఖ్యం. వారు సంతోషంగా ఉండాలి. అదే నా ధ్యేయం. ఐదేళ్లలో గరిష్ఠంగా చేయగలిగినంత అభివృద్ధి చేశాను. మాడుగుల నియోజకవర్గంలో ఏ గ్రామం వెళ్లినా హారతులు పడుతున్నారంటే సీఎం జగన్ మోహన్‌రెడ్డి సహాయంతో చేసిన ప్రగతి పనులే కారణం. మారుమూల గ్రామాలు సైతం పక్కా రహదారులు, సచివాలయం, ఆర్బీకే, సీసీ రోడ్లతో కళకళలాడుతున్నాయి. గ్రామీణ ప్రాంతంపై అవగాహన ఉన్న నాకు పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కేటాయించడంతో కొండబాటలుగా ఉన్న గిరి గ్రామాలన్నింటికీ కోట్లాది రూపాయలతో రోడ్లు వేసి, ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేశాను. ఆదర్శ నియోజకవర్గంగా మార్పు తీసుకురావడం సంతృప్తినిచ్చింది. రానున్న కాలంలో మిగిలి ఉన్న పనులను సైతం ప్రజలు అడగకుండా నేనే స్వయంగా తెలుసుకుని పూర్తి చేస్తాను. నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని బంగారు పల్లెగా మారుస్తాను. నన్ను నమ్ముకున్న నియోజకవర్గ ప్రజలకు ఆజన్మాంతం అండగా ఉంటాను.

– బూడి ముత్యాలనాయుడు, ఉప ముఖ్యమంత్రి

సాక్షి క్లాసిఫైడ్స్

Education

DISTANCE EDUCATION

■ ఆంధ్రా యూనివర్సిటీ డిస్టెన్స్ ఎడ్యుకేషన్: BA, B.Com, B.Sc., MA, M.Com., M.Sc., MBA & MCA అడ్మిషన్స్ జరుగుచున్నవి. ఫోన్: 73862 63237, 90590 86040 [V-2429]

Real Estate

FLAT FOR SALE

■ Ushodaya Junction 1800 Sft. 3 Bed Room Flat East Facing Yendada 950 Sft. 2 Bed Room Flat East Facing For sale. Cont : 99082 32343, 80087 71195 [V-2430]

HOUSE FOR SALE

■ శృంగవరపుకోట, విజయనగరం జిల్లా, శృంగవరపుకోట పెద్ద వీధిలో 3 అంతస్తుల కొత్త Building ప్రతి అంతస్తు 1000 చ॥అ॥ అమ్మకమునకు కలదు. కాంటాక్ట్ 6300443687 [S-1260545]

LAND FOR SALE

■ 10 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకానికి కలదు. విజయనగరం జిల్లా, బాడంగి మండలం, కోడూరు గ్రామం. ఫోన్: 93984 79721, 94403 05444 [V- 2411]

PLOT FOR SALE

■ 1) పెందుర్తి, పినగాడి జం॥ దగ్గర్లో 40/30 ft తారురోడ్డు, బ్రైన్స్, కాంపౌండ్ వాల్‌తో @ 8500/- గ॥. 2) L.కోట / బొద్దాం దగ్గర 30ft రోడ్డు, నిమ్మ / కొబ్బరి మొక్కలతో @ 4500/- గ॥ స్పాట్ రిజి॥. ఫోన్: 98859 57795 [V-3016]

■ GVMC అప్పికొండ బీచ్‌కి వెళ్ళే రోడ్డులో 9 లక్షలకే 133 గజాలు 150 ప్లాట్స్ గలవు. దగ్గరలో ఇల్లులు, బస్సులు, బజారులు అన్ని సౌకర్యాలు కలవు. ఫోన్: 81217 60605 [V-796986]

■ కేవలం 6,50,000/-కే ఇంటి స్థలం విజయనగరం సిటిలో అన్ని డవలప్‌మెంట్స్‌తో సులభమైన వాయిదా పద్ధతి కలదు మరియు స్పాట్ రిజిస్ట్రేషన్ సౌకర్యం. ఫోన్: 90309 64482 [V- 697]

■ Rushikonda - Bheemili Beach Road Chepaluppada Residential Area 500-1000 Sq.yds. GVMC Limits, VUDA Panchayati Plots. Ph : 88229 09999 [V- 3641]

TO - LET

■ Office / Commercial 3 BHK, 1500 Sft., Ground Floor HIG-1 A/ 188 Beach Road (Nr.Arch) Sagarnagar. Contact : 90000 39223, 98852 46856 [V- 797197]

ప్లాట్స్ అమ్మకం

అనకాపల్లి జిల్లా, దేవరాపల్లి మండలం గరిసింగి (ఎన్.ఎ.డి. జంక్షన్ నుండి 50 కి.మీ.) వద్ద 60 ఎకరాలలో అగర్, శాండిల్ ఉడ్ & డేట్స్ ప్లాంటేషన్ మరియు రిసార్ట్స్ (క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్, కాటేజస్, కేంపింగ్, బోటింగ్ & ఫిషింగ్ లాంటివి) సదుపాయాలతో అభివృద్ధి చేయబడుచున్న వెంచర్ "ఫీనిక్స్ వ్యాలీ"లో ప్లాట్లు కొనుగోలు చేయుటకు / సైట్ విజిట్ చేయుటకు సంప్రదించండి.
7386435677

RESTAURANT FOR SALE

■ Pizza Den (Continental) Restaurant For Sale. Only For 7.5 L. 750 Sft, Limited Time, Karasa Main Road, Near Indian Oil Petrol Bunk, NAD. Ph : 63020 12530, 91548 79440 [V- 797196]

Services

GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 11574]

■ గోల్డ్ లోన్స్ : బ్యాంక్ / ప్రైవేట్. తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించబడును. వాటిపై డబ్బు EMI సౌకర్యం కలదు. సంప్రదించండి : 63003 74338, 98485 62020 [V- 823753]

OLD AGE HOME

■ Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్: 87904 49799, 90103 92178 [V- 797134]

Wanted

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్ కలవు. మీ పేరు, అడ్రస్ కాల్/ వాట్సాప్ చేయగలరు. 9059663584. [M-1233871]

■ Delivery Boys అర్జెంటుగా కావలెను. జీతం : 12,000/- & PF/ESI సదుపాయం కలదు. Insurence , Weekly Offs కలవు. ఫోన్ : 98490 80059, 81061 05517, 97046 15536 [V-791079]

■ నూతనంగా ప్రారంభించిన మా సంస్థలో మార్కెటింగ్ సిబ్బంది, ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఫిక్స్‌డ్ జీతం 15K మరియు పనిమనిషి కావలెను. సంప్ర॥ : 76610 00012, 93463 48999 [V- 823752]

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

■ ప్రముఖ సంస్థలో విశాఖపట్నంలో ఈ క్రింది ఉద్యోగముల కొరకు అభ్యర్ధులను ఎంపిక చేయబడును. (1) మేనేజర్స్, (2) కో-ఆర్డినేటర్స్ (స్త్రీ/పురు॥). ప్రైవేట్ & ప్రభుత్వ సంస్థలలో పనిచేయువారు & పదవీ విరమణ చేయువారు అర్హులు. Monthly Package : 40,000-1 Lakh వరకు నిర్ణయించబడింది. ఇంటర్వ్యూ 9 & 10 మార్చిన మా ఆఫీస్ వద్ద జరుగును. ఫోన్ : 93934 93936 [V-3020]

■ అనకాపల్లిలో ప్రముఖ రెడీమేడ్ గార్మెంట్ షోరూమ్‌లో పనిచేయుటకు మేనేజరు (పు) డిగ్రీ / స్టాఫ్ (10th/ఇంటర్) కావలెను. ఫోన్ : 90523 81026 [V-791078]

■ Free Software Traning : B.Tech - Degree 21, 22, 23 Pass Outs, 4 Months Duration @ Dwarakanagar. Ph : 99633 66009, 95739 79344 [V-5525]

■ భీమవరం ప్రముఖ ఈవెంట్ నందు ఫుల్‌టైమ్ పనిచేయుటకు వెల్కమ్ గర్ల్స్, కేటరింగ్ గర్ల్స్ కావలెను. Age : 18-28, జీతం : 25,000/- to 30,000/-, రూమ్ & భోజనం సదుపాయం కలదు. ఫోన్: 90632 85565 [V-775101]

■ మీరు ఉన్న చోటు నుండి డిజిటల్‌గా వర్క్ చేస్తూ ప్రముఖ గ్లోబల్ కంపెనీలో అధిక ఆదాయం సంపాదించవచ్చు. (పార్ట్ / ఫుల్ టైం) 100% ఎటువంటి ఫీజులు ఉండవు. సంప్ర : 97015 05819 [V-797198]

■ న్యూఢిల్లీలో ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబంలో 1 సం వయస్సు గల బాబును చూసుకోవడానికి కేర్ టేకర్ కావలెను. వసతి భోజనం కలదు. ✆ 93969 71848. [O-759045]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 95736 33520,89197 39694. [M-1167540]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ: 18K. Ph: 9160900024/9640400073 [HA-1320]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన గోరంత! స్పందన కొండంత!! సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.

అర్జెంటు, అమ్మకం, రియల్ ఎస్టేట్, ఫర్నీచర్స్, ఆటోమొబైల్స్, కంప్యూటర్స్, సర్వీసెస్, కావలెను

అనకాపల్లి : 9010546644
యలమంచిలి : 9951602901
చోడవరం : 9010210265
నర్సీపట్నం : 9010234557
పాడేరు : 9010973030

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.475/-
అదనపు లైను రూ.100/-
+ 5% జి.ఎస్.టి. అదనం

ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి జన్మదిన శుభాకాంక్షలు

పాడేరు : పాడేరు ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ అరకు పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి జన్మదిన వేడుకలు శుక్రవారం పాడేరు పట్టణంలోని తలార్‌సింగి వద్ద ఆమె క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానులు తరలివచ్చి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా పాడేరు నియోజకవర్గ సమన్వయకర్త మత్స్యరాస విశ్వేశ్వరరాజు, ఆమె భార్య జీకే వీధి జెడ్పీటీసీ సభ్యురాలు కిముడు శివరత్నం ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న పాడేరు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త మత్స్యరాస విశ్వేశ్వరరాజు దంపతులు

మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మహిళా దినోత్సవానికి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం హయంలో సీఎం వైఎస్ జగన్ సారథ్యంలో మహిళ సంక్షేమానికి పెద్ద పీట వేశారన్నారు. ప్రతి పథకం మహిళల పేరిట ప్రవేశపెట్టి వారి ఆర్థిక స్వావలంభనకు కృషి చేశారన్నారు. మహిళల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు రూపొందించి అమలు చేస్తున్నారన్నారు. వైఎస్సార్‌సీపీలో మహిళలు ఇచ్చినవన్ని పదవులను దేశంలో ఏ రాజకీయ పార్టీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో మహిళ లోకమంతా వైఎస్సార్‌సీపీకి అండగా నిలవాలని కోరారు. అనంతరం పలువురు మహిళలను దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

- కేసు నమోదు చేసిన పోలీసులు

హుకుంపేట: వంతెన వద్ద ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. మండలంలోని పాడేరు–హుకుంపేట సరిహద్దు సన్యాసమ్మపాలెం వంతెన వద్ద పాడేరు మండలం కుజ్జెలి గ్రామానికి చెందిన యువకుడు బొండ జ్యోతి ఆదిత్య(20) మృతదేహం శుక్రవారం వేలాడుతూ కనిపించింది. దీనిని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఎస్‌ఐ సతీష్ ఘటన స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి హత్య లేదా ఆత్మహత్య కోణంలో దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. మృతుడు దిగువమొదపుట్టు పాఠశాలలో స్టోర్ కీపర్ పనిచేస్తున్నాడు.

పోలీసు ముసుగులో కేటుగాళ్లు

- రూ.3 కోట్లకు ముంచేశారు
- టూ టౌన్ ఎస్‌ఐగా అవతారమెత్తిన సస్పెండైన సీఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్ రమేష్
- రైల్వేలో ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులకు మోసం
- ఒక్కొక్కరి నుంచి రూ.12లక్షల నుంచి రూ.15 లక్షలు వసూలు
- ముగ్గురిని పెళ్లాడిన ఘనుడు

విశాఖ సిటీ: ఒక మిస్సింగ్ కేసు.. పెద్ద మిస్టరీని బట్టబయలు చేసింది. ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను రూ.3 కోట్లకు ముంచేసిన ఘరానా నకిలీ పోలీసు వ్యవహారమిది. ఎస్‌ఐగా అవతారమెత్తి.. తన చేతిలో మోసపోయిన యువతినే బుట్టలో వేసుకొని.. ఆమెతో కలిసి అనేక మందిని దోచుకున్న సస్పెన్షన్‌కు గురైన సీఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్ హనుమంతు రమేష్ (47) వ్యవహారం ఇపుడు నగరంలో సంచలనం రేకెత్తిస్తోంది. రైల్వేలో ఉద్యోగాలు ఇప్పిస్తానని ఒక్కొక్కరి నుంచి రూ.12లక్షల నుంచి రూ.15 లక్షలు వసూలు చేసిన దగ్గర నుంచి.. నకిలీ రైల్వే వెబ్‌సైట్ తయారీ.. హాల్ టికెట్ల జారీ.. విజయవాడలో ఒక హోటల్‌లో ఉత్తుత్తి ప్రవేశ పరీక్ష నిర్వహణ.. హైదరాబాద్‌లో దక్షిణ మధ్య రైల్వే కార్యాలయంలో ఇంటర్వ్యూల పేరుతో హడావుడి.. నకిలీ అపాయింట్‌మెంట్ ఆర్డర్లు జారీ.. ఇలా అనేక మంది నిరుద్యోగులను నిలువు దోపిడీ చేసిన ఆ రహస్య దంపతుల తెలివితేటలకు పోలీసులు సైతం విస్తుపోయారు. వివరాల్లోకి వెళితే..

సస్పెండ్ అయినా..

శ్రీకాకుళం జిల్లా మెళియాపుట్టు ప్రాంతానికి చెందిన హనుమంతు రమేష్ సీఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్ పనిచేస్తున్నాడు. 2022 సంవత్సరంలో జమ్మూ కాశ్మీర్‌కు బదిలీ అయినప్పటికీ అతడు విధుల్లో చేరలేదు. దీంతో దీర్ఘకాలం సెలవు తీసుకోవడంతో సీఆర్‌పీఎఫ్ ఉన్నతాధికారులు అతడ్ని సస్పెండ్ చేశారు. ప్రస్తుతం రమేష్ పెందుర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలో అడవివరం ప్రాంతంలో ఆర్ఆర్ టవర్స్‌లో నివాసముంటున్నాడు.

ఎస్‌ఐగా అవతారమెత్తి..

సీఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్‌గా సస్పెన్షన్‌కు గురైన రమేష్ విశాఖ టూటౌన్ ఎస్‌ఐగా అవతారమెత్తాడు. తన నివాస ప్రాంతంలోనే కాకుండా పెందుర్తిలో కొన్ని సామాజిక వర్గాల పెద్దలను అదే విధంగా పరిచయం చేసుకున్నాడు. రైల్వే శాఖలో కొంత మంది ఉన్నతాధికారులతో తనకు సత్సంబంధాలు ఉన్నాయని అందరికీ చెప్పుకొచ్చాడు. రైల్వే శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించాడు. దీంతో అనేక మంది నిరుద్యోగులు రమేష్ మాటలు నమ్మి రూ.12 లక్షల నుంచి రూ.15 లక్షలు వరకు సమర్పించుకున్నారు.

యువతులకు వల..

యువతులకు వల వేయడంలో రమేష్ సిద్ధహస్తుడు. ముందు ఒక మహిళను వివాహం చేసుకున్నాడు. కొన్నాళ్లకు ఆమె అక్కపై కన్నేసి ఆమెను కూడా పెళ్లాడాడు. ఆ ఇద్దరితోనే ఆగిపోలేదు. రైల్వేలో ఉద్యోగం ఇప్పిస్తానని విశాలాక్షి నగర్ ప్రాంతానికి చెందిన ప్రవీణ అనే యువతి నుంచి కూడా రమేష్ రూ.15 లక్షల వరకు డబ్బు తీసుకొని మోసగించాడు. ఉద్యోగం రాకపోయే సరికి ప్రవీణ తండ్రి అతనిని గట్టిగా నిలదీశాడు. దీంతో అతడు తీసుకున్న డబ్బు తిరిగి ఇచ్చేశాడు. అయితే ప్రవీణను మాత్రం సింహాచలంలో రహస్యంగా పెళ్లి చేసుకున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైనట్లు సమాచారం. రమేష్‌తో కలిసి ప్రవీణ కూడా పోలీస్ అని చెప్పుకుంటూ నిరుద్యోగులకు వల వేసింది.

డమ్మీ పిస్టల్‌తో బెదిరించి

రోజులు గడుస్తున్నా ఉద్యోగాలు రాకపోవడంతో అభ్యర్థులు రమేష్‌ను నిలదీయడం ప్రారంభించారు. ఒకసారి అతడి ఇంటికి వెళ్లి వాగ్వాదానికి దిగారు. తమకు డబ్బులు ఇవ్వకపోతే పోలీసులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. దీంతో రమేష్ తన వద్ద ఉన్న డమ్మీ మెటల్ పిస్టల్‌ను చూపించి వారిని బెదిరించాడు. అనంతరం విశాఖ నుంచి ప్రవీణతో కలిసి పరారయ్యాడు.

నకిలీ వెబ్‌సైట్.. ఉత్తుత్తి పరీక్ష

నిరుద్యోగులను నుంచి రూ.కోట్లు కాజేసేందుకు రమేష్, ప్రవీణ అడుగడుగునా మోసాలకు తెరతీశారు. అభ్యర్థులను నమ్మించేందుకు వీరు ఏకంగా నకిలీ రైల్వే వెబ్‌సైట్‌ను రూపొందించారు. దాని ద్వారా అభ్యర్థులకు మెయిల్స్ ద్వారా ఉద్యోగ సమాచారాన్ని పంపించే వారు. నకిలీ హాల్ టికెట్లు జారీ చేశారు. విజయవాడలో ఒక హోటల్‌లో ఉత్తుత్తి పరీక్ష సైతం నిర్వహించారు. అంతటితో ఆగకుండా కొద్ది రోజులకు ఇంటర్వ్యూ ఉందని హైదరాబాద్‌లో డీఆర్ఎం కార్యాలయానికి రావాలని మెసేజ్‌లు పంపించారు. అభ్యర్థులు అక్కడికి వెళ్లగా రమేష్ వారిని రిసీవ్ చేసుకున్నాడు. ఉన్నతాధికారులతో మాట్లాడి వస్తానని చెప్పి కొంత సేపు కార్యాలయంలో తిరిగి వచ్చాడు. ప్రస్తుతం అధికారులు బిజీగా ఉన్నారని మరోసారి ఇంటర్వ్యూలు నిర్వహిస్తానని చెప్పి అభ్యర్థులను అక్కడి నుంచి పంపించేశాడు. వీరికి ఉద్యోగాలు వచ్చేశాయని ఈ నకిలీ నియామక పత్రాలు చూపిస్తూ మరికొంత మంది నుంచి కూడా డబ్బులు వసూలు చేశారు.



ప్రవీణతో రమేష్

భార్య మిస్సింగ్ ఫిర్యాదుతో వెలుగులోకి?

తన భర్త కనిపించడం లేదని రమేష్ భార్య ఈ ఏడాది జనవరి 24వ తేదీన పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసుల మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఈ దర్యాప్తులో అనేక విస్తుపోయే వాస్తవాలు పోలీసుల దృష్టికి వచ్చాయి. వారికి అందిన సమాచారం ప్రకారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు రమేష్, ప్రవీణలపై నెల రోజుల పాటు నిఘా పెట్టారు. సాంకేతికత సహాయంతో వారు హైదరాబాద్‌లో ఉన్నట్లు గుర్తించారు. ఇదే సమయంలో కొంత మంది బాధితులు పెందుర్తి పోలీసులను ఆశ్రయించారు. వారి ఫిర్యాదులు ఆధారంగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు హైదరాబాద్‌కు వెళ్లి రమేష్, ప్రవీణలను అదుపులోకి తీసుకున్నారు.

రహస్యంగా విచారణ..

నిరుద్యోగులను నిలువునా ముంచిన ఇద్దరినీ పోలీస్ ఉన్నతాధికారులు రహస్యంగా విచారిస్తున్నారు. కేసు దర్యాప్తులో ఉండడంతో వివరాలు వెల్లడించడం లేదు. అయితే ఇప్పటికే కీలకమైన ఆధారాలు సేకరించినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. త్వరలోనే వీరిని అరెస్టు చూపించే అవకాశాలు ఉన్నాయి.